# కాలమ్ దాటని కథ

విభ విద్యాసాగర్ పెళ్ళి,పెళ్ళి తంతు అంతా పూర్తి అయ్యింది.

మూడురోజుల అనంతరం పెళ్ళి కూతురి ఇంటికి వచ్చారు. ఆ రోజే శోభనం.

పాలగ్లాసుతో గదిలోకి అడుగు పెట్టింది విభ ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు. ఎంతసేపు నిలుచుని ఉందో భుజంపై మెత్తని స్పర్శకు తలపైకెత్తి చూసింది. ఎదురుగా విద్యాసాగర్. ఒక్కసారే భయం, ఆనందం, దడ, వణుకు అన్నీ పుట్టుకొచ్చాయి. ఇక చెప్పేయాలి అనుకుంది మనసులో వందో సారి. మెల్లగా గ్లాసు ప్రక్కన పెట్టి 'మీతో




కొంచెం మాట్లాడాలి' అంది. 'ఓ ష్యూర్' అన్నాడు నవ్వుతూ

మన పెళ్ళికి ముందు మీరు నాకు తెలియదు. నేను కూడా మీకు తెలియదు. పెళ్ళి చూపుల పేరుతో కొద్ది నిమిషాలు చూసినంత మాత్రాన సరిపోదు. మిమ్మల్ని నేను, మీరు నన్ను అర్థం చేసుకోవాలి.

అందుకే ఇపుడు బెరుకుగా ఈ కార్యక్రమం జరగడం నాకు ఇష్టంలేదు. కొంత కాలం స్నేహితులుగా ఉండి అర్థం చేసుకొన్న తరువాత బాగుంటుంది కదా' అంది

'నేను కూడా సరిగా ఈ విషయాలే చెప్పాలి అనుకొన్నాను నా భావాలు గ్రహించే నట్లు చెవుతున్న నీవు నా భార్య కావడం నా అదృష్టం అంటూ ఆనందంతో కౌగిలించుకున్నాడు సాగర్.

కౌగిలిలో ఎన్నో భాష్యాలు చవి చూసి ఆ జంట మంచంపై ఒరిగిపోయారు. ఏ కార్యక్రమం అయితే వాయిదా వేయాలని అనుకున్నారో అది దిగ్విజయంగా ముగిసింది. ఫస్ట్‌నైట్ తెల్లబోయింది.

— విజయలక్ష్మి

ముందుగా బాటలో వొంగి ఏరడం మొదలు పెట్టినారు. వారి చేతుల్లో వుండిన బుట్టలు నిండగానే దిబ్బల నడుమ వున్న సందులో కుప్పగా పోసినారు. రాలుతున్న కాయల్లో అక్కడక్కడా పచ్చివి కూడా వుండాయి.

–కేశవులు నాయుడు చింతచెట్టు దగ్గిరికే రాలేదు. ఆయనకు మాకులెక్కను చేతగాదు. ఒకదఫా మర్రి ఆకుల్ని కోసుకొద్దాం పద, విస్తరాకులైనా కుట్టుకోవచ్చని - సరోజ కేశవులు నాయుడ్ని ఉప(ద్రవం) పెట్టింది. ఆ నస పడలేక కేశవులు నాయుడు మర్రి చెట్టు చేరినాడు. దండం పెట్టి ఎక్కినాడు. కొమ్మల్లోకి పోయి కిందికి మాస్తే - ఆయనకు వణుకు పుట్టింది. ఇందునా ఆయన కాళ్లు మంచివి గావు. అరికాళ్లు నెర్రెలు చీలి వుంటాయి. అందులో గులకరాళ్లు చేరి పోవడం వల్ల ఆయన సరిగా నడవ లేడు కూడా. ఎగరేసుకుంటూ నడుస్తాడు. ఆయనని - అనుకాళ్లు, మాకు కొమ్మల్లో చేరిన కేశవులు నాయుడి కండ్లు బూజులు కమ్మినాయి. ఎట్లనో మాకు దిగేసినాడు. ఆరోజునుంచి ఈరోజుటికి కూడా కేశవులు నాయుడు కానగమాకు కూడా ఎక్కిన పాపాన పోలేదు. సరోజ కూడా బల(వ)ంతం చేసేది గాదు–

నీల, సరోజలు నడుములు వంచి గబగబా చింత కాయలు ఏరుకుంటూ వుండగా, అదే దోవన పోతుండిన ఒక ఏడేండ్ల పిలగాడు టకీమని వొంగి నాలుగు చింత కాయలు ఏరుకుని నిక్కర జేబీలో దూరుపుకున్నాడు. ఇతి జూసిన నీల-నోటినుంచి కరుగ్గా మాటలు రానిచ్చింది: "ఒరేయ్, దొంగ మొకమోడా? ఆ చింతకాయల్ని అక్కడ వెయ్. ఏమినాయినా, ఏ వూరు మంది? వూరోళ్ల సొత్తును వుక్కళంగా (ఆశగా) ఎత్తకపోవా అంటావా, దొంగనాబట్టా!"

వెనకాన, వుత్తరం వైపునుంచి ఆ పొలగాడి అమ్మ లచ్చుములు నెత్తిం పచ్చి కసువు (గడ్డి) తట్ట పెట్టుకుని వస్తూ వుండడం నీల గమనించింది గాదు. నీల మాటలతో అగుమానం పడిన పిలగాడు జేబీలో చెయ్యిపెట్టి ఒక్కొక్క కాయే కింద వేసేసినాడు. 'పిలగాడు పిడికెడు చింతకాయలు ఏరుకుంటే లంజ ఎంత మాట అనిందో మాస్తివా?' అనుకుని లచ్చుములు మనసును కష్టం పెట్టుకొనింది.

"నోటికి అడ్డంబడ్డం (అర్థం పర్థం) వుండాలనే, నీలా. నా బిడ్డి దొంగతనం జేసినాడా ఏమి? మీ ముందర్నేపబ్బిలిగ్గానాలుగు చింతకాయలు ఏరుకున్నాడు. అంతలో మాత్తానికి కొడుకు వరసైన బిడ్డను పట్టుకోని 'దొంగ నాబట్టా' అని అంటావా?" - అంటూ లచ్చుములు బారెడు పొడుగు నిష్టూరం పోయింది. లచ్చుములు అంతటి బరువైన తట్టను పెట్టుకొని గూడా ప్రయత్నం మీద వొంగి కొడుకి జుట్టును చేతికి తీసుకుని, "నాబట్టా, దోవన పోయేటోడివి గమ్మన పోలేవా? ఎందుకని వొంగి ఆ నాలుగు కాయలు ఏరుకుంటివి! కానీగానీ ఆ నా సవితి నోట్లో ఎందుకు పడితివి? అది గొంతుకు అనేటట్టు సాడు (men-cess blood) పోస్తింది. ఊరగాయ నంజుకుని సగి(యి)ంచినట్టు తాగు నా కొడకా!" అంటూ కోప్పడి నాలుగు వాయించింది. నీల యిందుకు మారుగా నోరు తెరిచి ఏమీ మాటా డ లేదు. లచ్చుములూ పిలగాడూ దూరమైపోయినారు. అందాకా ఈ జగడం వింటూనే గమ్మున వుండిన సరోజ, 'ఇది (నీల) బిడ్డల్ని కనినా గొడ్డు ముండే' అనుకొనింది.

నీలకు కూడా ఒక్క నిమిసం పాటు కలుక్కు మనింది. అయిదార్రోజుల ముందర జరిగిన ఒక సంగటం (న) గుర్తుకు రాంగానే నీల మళ్లీ బిగుసు కొనింది.

–కయ్య దగ్గిర్నించి ఏదో పని జూసుకుని యింటికి వస్తా వుండింది నీల. ఆమెతో పాటుగా ఎనిమిదేండ్ల కూతురు సరస్వతి కూడా వుండిందప్పుడు. సరస్వతి నడస్తా నడస్తా ఆగిపోయి కొంగుపట్టి లాగి, 'అమ్మా మ్మే, చెరకు –' అడిగింది. సరస్వతి ఆగిన చోటుకు పక్కన్నే – లచ్చుములు వాళ్ల చెరకు గానుగ ఆడుతూ వుండినారు. 'దగ్గిరికి పోయి ఒక బిళ్ల అడుగు. ఇస్తార' ని కూతుర్తో చెప్పింది నీల. పాపం సరస్వతి గానుగ దగ్గిరికి చేరి వానస్తా నిలబడు కొనింది. అప్పుడక్కడ లచ్చుములు గానుగకు చెరకులు అందిస్తూ వుండింది. ఇరవైయ్యేండ్ల ఆమె పెద్దకొడుకు గానుగకు కట్టిన ఎద్దుల్ని అదిలిస్తూ వుండినాడు. లచ్చుములు మొగుడు చెరకుపాలు కాగే పెనము దగ్గిర చేరుకొని ఎండు చెరకాకును పొయ్యిలో దూరుస్తూ వుండినాడు. లచ్చుములు కూతురు ఇద్దరు కూలి మనుషుల్తో పాటు కొడవలి చేతబట్టుకొని చెరకు ఆకును వొలుస్తూ వుండింది. గానుగ దగ్గిర వుండే యింతమందీ సరస్వతిని గమనించిన వాళ్లు కారు. సరస్వతి పసిబిడ్డ గదా. తినిపారేసే చెరక్కు ఆశిపడింతి గదా. ఆ అంతమందీ బిడ్డ చేతిలో మూరడు చెరకు బిళ్లను పెట్టలేకపోయినారు. నీల పిలిచేసరికి సరస్వతి వొట్టి చేతుల్తో గానుగ దగ్గిర్నించి తిరిగొచ్చేసింది. కవళం కోసరం గడప దగ్గిర నిలబడిన కుక్క ఆశ గుండ్రాయితో తీరిపోయినట్టు అయింది సరస్వతి పరిస్థితి గూడా.

'వాళ్ల సొత్తు దగ్గిర వాళ్లు అంత కరట్టుగా వుండినప్పుడు - మన సొత్తు దగ్గిర మనం వుంటే తప్పా? మనం చేసింది పొరబాటేమీ లేద' ని నీల నిమ్మళించింది.

సిద్దమనాయుడు చింతమాను దిగి దండం పెట్టుకున్నాడు. ఇంగ ఇక్కడ నా పనైపోయింది - అన్నట్టుగా ఆయన అక్కడ మంచి తూర్పు దిక్కుగా పోయినాడు.

నీల, సరోజ చింతకాయలన్నీ ఏరి కుప్పగా పోసేసినారు. ఇంక వాటిని పంచుకోవాల. నీలో, సరోజో కాయల్లో బాగం పెడితే వలపచ్చికానికి (పక్షపాతం) చోటు వుండవచ్చునని - ఆ ఇద్దరూ పంపకంలో చెయ్యి వెయ్యడానికి జంకుతూ వుండిపోయినారు.

ఇంతలో చంకన తట్ట పెట్టుకుని, గూని వంచుకుని నడుచుకుంటూ కయ్యాల దగ్గిరికి పోతూపోతూ కనిపించింది వారమ్మ. 'అత్తా అత్తా! పొదువురా.' అంటూ పిలిచింది సరోజ. తోడికోడాళ్లమ, చింతకాయల కుప్పమా మాసేసరికి వారమ్మకు సంగతి తెలిసి